## సిద్దప్ప వరకవి ఆశ్రమంలో ఘనంగా పూజలు

**కోహెడ, నవంబరు 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుండారెడ్డి పల్లి సిద్దప్ప వరకవి ఆశ్రమంలో ఆశ్రమ బాధ్యులు అనంతవరం మాణిక్యలింగం ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. సిద్దప్ప వరకవి చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు కుంకుమ తులసి పూజలు చేశారు. గ్రామంలోని పోచమ్మ, హనుమాన్ దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆశ్రమంలో గోల్కొండ కవిగా తెలంగాణ వేమనగా పేరుపొందిన సిద్దప్ప వరకవి విగ్రహం వద్ద ఆయన కుటుంబ సభ్యులు, భక్తులు పూజలు నిర్వహించారు. ఆయనలో గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సిద్దప్ప రచించిన గ్రంథాల్లోని పద్యాలు పాటలను చదివారు. సరస్వతీ పూజ చేశారు. వివిధ జిల్లాల నుంచి వందలాది సంఖ్యలో తరలి వచ్చిన సిద్దప్ప శిష్యులు, భక్తులు ఆశ్రమంలో భజనలు చేశారు. ఆశ్రమానికి వచ్చిన భక్తులకు, గ్రామస్తులకు అన్నదాన వితరణ చేశారు. ప్రతి యేటా ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించడం అనవాయితీగా వస్తుందని కుటుంబీకులు తెలిపారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## కెజిబివి లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**వెల్దుర్తి, నవంబరు 5, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో తాత్కాలిక విధానంలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్. స్పెషల్ అధికారి కృష్ణతేజ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. కేజీబీవీలో తాత్కాలిక విధానంలో నైట్ వాచ్‌మెన్ ఒకటి. హెడ్ కుక్ రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటికి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తు చేసుకోవచ్చని వారన్నారు. అభ్యర్థులు స్థానికులై ఉండాలని అలాగే కనీసం 10వ తరగతి పాసై ఉండాలన్నారు. నైట్ వాచ్‌మెన్ కు చదువుతోపాటు రాత్రిపూట విధులు నిర్వహించ గల సామరస్యం అలాగే వంట చేసే అనుభవం కలిగి ఉండాలన్నారు. 18 నుండి 40 సంవత్సరాలకు వారు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. పూర్తిచేసిన దరఖాస్తును ఈ నెల 8 లోపు స్థానిక కేజీబీవీలో సమర్పించాలన్నారు. నియామకం పూర్తిగా తాత్కాలిక. నియమ నిబంధనల ప్రకారం నిర్ణయించ బడుతుందన్నారు. అభ్యర్థులపై పోలీస్ కేసులు. గతంలో రిమార్కుల వల్ల తొలగించిన వారు అనర్హు లని వారన్నారు. ఈ అవకాశాన్ని స్థానిక మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.



వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

### ఆలయాలకు తరలివచ్చిన భక్తులు

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:**

కార్తీకపౌర్ణమి సందర్భంగా బుధవారం జిల్లాలోని ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. సిద్దిపేట పట్టణంలోని కోటిలింగాల దేవాలయం, మోహినిపుర శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం, శరభేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి, దుబ్బాక శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం, పొట్లపల్లి శివాలయం తదితర దేవాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆయా శివాలయాలలో జలాభిషేకాలు చేశారు. కార్తీక మాసంలో దైవారాధన శ్రేష్ఠమని కార్తీక మాసంలో దీపారాధన వల్ల అంతా మంచి జరుగుతుం దున్న నమ్మకంతో భక్తులు ఆలయాలకు తరలివచ్చి ఉసిరికాయలపై దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించు కున్నారు. అలాగే చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామ శివారులోని ఉగ్ర నరసింహ స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దీపాలు వెలిగించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**పార్థివేశ్వరస్వామి దేవాలయంలో...**



ఆలయం వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు

**గజ్వేల్, నవంబరు 5 (ప్రభాతవార్త):** కార్తీకపౌర్ణమి సందర్భంగా ప్రజ్ఞా పూర్‌లోని శ్రీపార్థివేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దీపాలంకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో భక్తులు దీపాలను వెలిగించారు. ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో పార్థివేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కార్తీకమాసంలో నెల రోజుల పాటు పూజా కార్యక్రమాలు ఉండనున్నట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మాసం పవిత్ర మాసమని, కార్తీకమాసంలో శివున్ని ఆరాధిస్తే అన్ని శుభాలు కలుగుతాయన్నారు. ప్రతి సోమవారం పార్థివేశ్వర ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకుంటారని పేర్కొన్నారు.

### మల్లన్న సన్నిధిలో ఘనంగా లక్షద్వీప ఉత్సవం



మల్లన్న సన్నిధిలో లక్ష ద్వీపోత్సవ నిర్వహిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, నవంబరు 5,ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి సన్నిధిలో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వ హించారు. దేవాలయంలో లక్షద్వీప ఉత్సవ కార్యక్రమాన్ని ఆలయ అధి కారులు, అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర బల్వార్చన. అన్న పూజ నిర్వహించారు. రాత్రి సురభి నాట్య మండలి వారిచే భూకైలాష్ నాటక ప్రదర్శన నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకటేష్, ఏఈవో బుద్ది శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ సిబ్బంది, అర్చకులు, వేదపాఠశాల విద్యార్థులు, ఒగ్గు పూజా రులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవం

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 5, ప్రభాతవార్త :**

కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ ఎనే మల్లికార్జున స్వామి-బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. శ్రీరేణుక ఎల్లమ్మ చెరువు కట్ట పక్కనగల శ్రీఎనే మల్లికార్జున స్వామి దేవాలయంలో పెద్ద పట్నం వేసి కళ్యాణంగా ఘనంగా నిర్వహించారు.హుస్నాబాద్‌లో నిర్వహించిన కళ్యాణం తెలంగాణలోని పుట్టి ఇక్కడే పెరిగిన అపురూప శైవ పూజ 'మల్లన్న పట్నాలు' ఇందు కోసం ఆయా కళారూపాల్లో ఉపయోగించే వాయిదమ్మే 'జగ్గు' శివుని చేతిలో డమరుకం ఈ పదం తెలంగాణ ప్రాంతంలోనే వినిపిస్తుంది. ఈ వాయిద్యాన్ని మల్లన్న పట్నాలు, కళ్యాణానికి ఉపయోగిస్తారు. అచ్చమైన శైవ పూజలో మల్లన్న పట్నాలు వేస్తారు. శివ కళ్యాణం శివపురాణం కథంలో ప్రత్యేకంగా వినిపిస్తాయి. తెలంగాణ జిల్లాలోని అన్ని కులాలు అన్ని వర్గాలు దైవదర్శనానికి వెళ్లి పట్నాలు వేసి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు.ఈ కళారూపంలోనే పట్నాలు వేస్తే దైవ కళ్యాణంలో పాల్గొన్న అనుభూతి కలుగుతుంది. ప్రతి మూడు, ఐదు యేండ్లకు మల్లన్న దేవుని పట్నాలు వేసుకొని దేవుని కళ్యాణం జరిపించి మొక్కులు తీర్చుకుంటారు. భక్తులు కార్తీక పౌర్ణమి కావడంతో అధిక సంఖ్యలో పాల్గొన్నారని దేవాలయ వ్యవస్థాపకులు మేకల పద్మ చంద్రశేఖర్ యాదవ్, దేవాలయ కమిటీ తెలిపారు.

### నల్లకుంట చెరువును కలుషితం చేసిన

# కంపెనీని మూసేయాలి

*** కాలుష్యకారక కంపెనీలకు వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ * దోమడుగు గ్రామం మొత్తం కదిలి వచ్చిన వైనం**

**గుమ్మడిదల నవంబరు 5 ప్రభాతవార్త :** నల్లకుంట చెరువు కలుషితానికి కారణమని ఆరోపణలు ఎదుర్కొం టున్న ఫ్యాక్టరీ యూనిట్-1 మూసివేయాలని డిమాండ్ చేస్తూ దోమడుగు గ్రామంలో ర్యాలీ జరిగింది. అమర వీరుల స్తూపం నుంచి ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి, కాలుష్య వ్యతిరేక నినాదాలతో గ్రామం మార్మోగింది. కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యం లో ఈ నిరసన ప్రదర్శన జరిగింది. చెరువు విషతుల్యమై పశువులు చనిపోవడంతో చనిపోయిన దూడల బొమ్మ లను ఊరేగింపులో ప్రదర్శించి ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొని జీవించే హక్కు కోసం గళమెత్తారు. కంపెనీ చేస్తున్న కాలుష్యంపై పీసీబీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లు వెత్తాయి. కంపెనీ యాజమాన్యానికి అనుకూలంగా ప్రవర్తి స్తున్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు. ర్యాలీలో ఎన్‌ఏపీఎం నాయకి మీరా సంఘమిత్ర, టీపీజేఏసీ నేతలు రాజగోపాల్‌రెడ్డి, ముత్యాలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా ఉద్యమాల వేదిక ప్రతినిధులు దీప్తి, హేమంత్, విజయ లక్ష్మితోపాటు కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ మంగయ్య తదితరులు పాల్గొన్నారు. దోమడుగు గ్రామం లోని నీటి వనరులను, భూగర్భ జలాలను కలుషితం చేస్తూ, తమకు అన్ని విధాలుగా నష్టం చేకూర్చుతున్న కాలుష్యకారక కంపెనీలకు వ్యతిరేకంగా దోమడుగు ప్రజలు చైతన్యం చాటారు. నల్లకుంట చెరువు పూర్తిగా విషతుల్యం కావడంతో కొన్ని రోజులుగా వాళ్లు వివిధ రూపాల్లో పోరాటం కొనసాగిస్తున్నారు. నల్లకుంట చెరువు కలుషితం కావడానికి ఈ ఫ్యాక్టరీ కారణమంటూ వాళ్లు పెద్దఎత్తున నినాదాలు చేశారు. తక్షణమే ఈ పరిశ్రమను మూసివేయాలని డిమాండ్ చేశారు. కాలుష్య జలాల కార ణంగా చనిపోయిన దూడల బొమ్మలను ఊరేగింపులో ప్రదర్శించారు. మహిళలు అధికసంఖ్యలో పాల్గొని, తమ ఊరికి తీవ్ర నష్టం చేస్తున్న కాలుష్యకారక కంపెనీలపై చర్యలు తీసుకోవాలని నినదించారు. కనీసం తమ గ్రామంలో పండిన బియ్యాన్ని ఎవరూ కొనడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. దోమడుగు బియ్యం అని చెబితేనే ఎవరూ కొనడంలేదన్నారు. కలుషిత జలాల వల్ల బోర్లలోను నీళ్లన్నీ కలుషితం అయ్యాయని మహిళలు ఈ సందర్భంగా వివరించారు. చిన్నపిల్లల బొక్కలు అరిగి పోతున్నాయని, డాక్టర్ల వద్దకువెళ్తే తాగుతున్న నీళ్లే కారణ మని చెబుతున్నారని వాళ్లు వివరించారు. ఆరోగ్యాలు పాడైపోతున్నాయని, ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదన్నారు. విపరీతమైన ఘాటైన వాసనవల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమ ఊర్లో కాలుష్య తీవ్రత అధికంగా ఉండడంతో, కనీసం చుట్టాలు కూడా తమ ఇండ్లకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

నీళ్లను తాగిన పశువులు మృత్యువాత పడుతున్నా యని వివరించారు. కాలుష్య కారక కంపెనీని మూసి వేయని పక్షంలో, తమ నిరసనను కొనసాగిస్తామని గ్రామస్తులు నినదించారు. ఇంత జరుగుతున్నా ఏమాత్రం పట్టించుకోకుండా కంపెనీ యాజమాన్యానికే వత్తాసు పలుకుతున్న పీసీబీ అధికారుల తీరును ఎండగట్టారు. అవినీతి అధికారుల పైన చర్యలు తీసుకోవాలని కోరారు.

మీరా సంఘమిత్ర, ఎన్‌ఏపీఎం జాతీయ నాయకురాలు, టీపీజేఏసీ నాయకులు రాజగోపాల్‌రెడ్డి, ముత్యాలు, శ్రీని వాస్, ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక ప్రతినిధులు దీప్తి, హేమంత్,విజయలక్ష్మి, కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ మంగయ్య, సభ్యులు బాల్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్వేచ్ఛరెడ్డి, ఆనంద్‌రెడ్డి, శ్రీధర్, ఎల్లారెడ్డి, మురారి మధుకర్, సత్తిరెడ్డి, కిష్టారెడ్డి, బాలుగౌడ్, ఎం.యాదగిరి, పి.శంకరయ్య, బొంది వెంకటేష్, జయమ్మ, స్వప్న, శారద తదితరులు పాల్గొన్నారు.

**తీవ్రస్థాయిలో కలుషితమైనట్లు నీటి నమూనా పరీక్షల్లో వెల్లడి**

అధికారులు ఇటీవల నల్లకుంట చెరువు నీటి నమూనా లను తీసుకెళ్లారు. వాటి పరీక్ష ఫలితాలను గమనిస్తే తీవ్ర స్థాయిలో చెరువు నీళ్లన్నీ కలుషితమైనట్లు స్పష్టమైంది. అవినీతి వ్యవస్థల కారణంగా సంబంధిత కంపెనీపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పర్యావరణ పరిరక్షణతో పాటు కాలుష్య కారక కంపెనీలపై చర్యలు తీసుకునేందుకు ప్రజలు పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. తమ ఊరికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు దోమ డుగు వాసులు చేస్తున్న ప్రయత్నాన్ని అభినందిస్తున్నా మని శాస్త్రవేత్త డాక్టర్ కలపాల బాబూరావు అన్నారు. టిపిజెఎసి కో కన్వీనర్ కన్నెగంటి రవి మాట్లాడుతూ దోమడుగులో ఉన్న ప్రజలను ఈ పోరాటంలో భాగ స్వాములు చేయాలని పర్యావరణాన్ని రక్షించుకుంటూ ముందుకుపోవాలని పిలుపునిచ్చారు.

టిపిజెఎసి జిల్లా కన్వీనర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా కదిలి వచ్చిన దిలావర్‌పూర్ మహిళలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. దోమడుగులోనూ ఇదే చైతన్యం రావాలని ఆకాంక్షించారు. సుదీర్ఘ పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు.



కాలుష్యమైన నల్లకుంట చెరువు



నల్లకుంటపై ఆందోళన చేస్తున్న దోమడుగు గ్రామస్తులు

## ఏడుపాయల్లో కార్తీక శోభ.. లక్ష దీపోత్సవం...

**పాపన్నపేట, నవంబరు 5 ప్రభాతవార్త :** గల గల పారుతున్న సెలయేటి సవ్వడులు... గుండు గుండుకు గండ దీపాలు... శివసత్తుల పూనకాలు.. భక్తుల దుర్గమ్మ నామస్మరణతో ఏడుపాయల గుట్టలు ప్రతిధ్వనించగా కార్తీక దీపాల వెలుగులో ఏడుపాయల దేదీప్యమానంగా వెలుగొందుతూ ఆధ్యాత్మి కత ఉట్టిపడేలా అమ్మవారి అలంకరణతో భక్తులు తన్మయంతో ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయ క్షేత్రం కార్తిక దీపాలతో వెలిగిపోయింది. కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం అమ్మవారి ఆలయ క్షేత్రంలో లక్ష దీపో త్సవం నిర్వహించారు. ఈ దీపోత్సవ కార్యక్రమాన్ని ఏడుపాయల ఆలయ ఈవో చంద్రశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా ఆలయ అధికారులు అమ్మవారి రాజగోపురంలో ఏర్పాటు చేసిన ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి దీపోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. కార్తీక లక్ష దీపోత్సవానికి వివిధ ప్రాంతాల నుండి లక్షలాదిగా వచ్చిన భక్తులు అమ్మ వారిని దర్శించుకొని ఆలయ రాజగోపురం ప్రాంగణంలో భక్తులు కార్తిక దీపాలను వెలిగిం చారు. మరికొందరు మంజీరా నది నీటిలో ప్రమిద లను వదిలి మొక్కులు తీర్చుకున్నారు..

**వైభవంగా అమ్మవారి పల్లకి సేవ...**

ఏడుపాయలలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రా గోపురం నుండి పల్లకి సేవ ప్రారంభించారు. పల్లకి సేవ రాజ గోపురం నుండి శివాలయం ఆలయం ముందుగా అమ్మవారి నామస్మరణలతో పల్లకి సేవ కొనసాగింది..భక్తులు పోటీ పడుతూ పల్లకి సేవలో పాల్గొన్నారు.

దీపాలను వెలిగిస్తున్న దృశ్యం



## చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్



వివరాలు తెలుపుతున్న గజ్వేల్ ఏసిపి నరసింహులు

**వర్గల్, నవంబరు 5 ప్రభాతవార్త :** దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందని గజ్వేల్ ఏసిపి నరసింహులు తెలిపారు. బుధవారం గౌరారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొంగల వివరాలను వెల్లడించారు. దొంగతనాలకు పాల్పడుతున్న గజ్వేల్ పట్టణానికి చెందిన పర్వతం నర్సింలు, తూర్పాటి వంశీ, గజ్వేల్ మండలం కొల్గూరుకు చెందిన నూనె సంపత్‌లు ముగ్గురు వర్గల్‌లోని కల్లు దుకాణంలో ఉన్నారని నమ్మదగిన సమాచారం రావడంతో వారిని పట్టుకోవడంతో పాటు వారి వద్ద దొంగ వస్తువులను కొనుగోలు చేస్తున్న వర్గల్‌కు చెందిన కూరాకుల ఆంజనేయులును అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిని విచారించగా రాయపోల్ మండలంలోని వీరానగర్ గ్రామంలో గల వీరప్పస్వామి ఆలయం, ములుగు మండలం తునికిబొల్లారంలోని ఓ ఇంటి వద్ద టివిఎస్ ఎక్సల్, వర్గల్ మండలం శాఖారం, రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి, అనాజిపూర్, గొల్లపల్లి, వేలూరు గ్రామాల్లోని పెద్దమ్మతల్లి ఆలయాల్లో, తునికిఖాల్సా ఎల్లమ్మ దేవాలయం, శ్రీ ఉమారామలింగేశ్వరాలయంలో గంటలతో పాటు హుండీ దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి టివిఎస్ ఎక్సల్ వాహనంతో పాటు గంటలు, ఇత్తడి ప్లేట్, మాణిక్యాలు, రాగి చెంబు, నాలుగు మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ నిందితులపై గతంలో కూడా పలు దొంగతనాల కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి, గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రైతు రక్షణ సమితి నేతలు

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తెలంగాణ రైతు రక్షణ సమితి

**వెల్దుర్తి, నవంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని ఎం జలాల్పూర్ గ్రామంలో ప్రభుత్వం నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవా రం తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు అంతం గారి వెంకటేశంతోపాటు పలువురు పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యం కొనుగోలులో రైస్‌మిల్లర్ల సమస్యలు ఉన్నాయని వారన్నారు. ఈ సందర్భంగా ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వార న్నారు కార్యక్రమంలో తెలంగాణ రైతు సంరక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. చంద్రశేఖర్. సలహాదారు కొండ ఎల్లం యాదవ్. లతోపాటు రైతులు పాల్గొన్నారు

## కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లెక్చరర్ మృతి

**మనూర్, నవంబరు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్గోయి గ్రామానికి చెందిన నాగరాజ్ కర్ణాటక రాష్ట్రంలోని హాలిఖేడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నాగరాజ్ నారాయణఖేడ్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన సన్నిహితులతో కలిసి మహారాష్ట్రలోని గాణగాపూర్‌లో కొలువున్న శ్రీదత్తాత్రేయుడిని దర్శించుకుని కారులో ఇంటి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో నాగరాజ్ మృతి చెందినట్లు తెలుసుకున్న కుటుంబ సభ్యులు, కళాశాల బాధ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. మృతుడు నాగరాజ్‌కు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. మృతదేహాన్ని కర్ణాటకలోని బీదర్ పట్టణంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది.

## కరెంట్ స్తంభాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### పటాన్ చెరు సమీపంలో ఘటన

**పటాన్‌చెరు, నవంబరు 5 ప్రభాతవార్త :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు జాతీయ రహదారి 65 ముత్తంగి గ్రామ సమీపంలో కార్లను తప్పించబోయి బ్రేక్ పడకపోవడంతో బస్సు డ్రైవర్ డివైడర్ ఎక్కించి కరెంట్ స్తంభానికి ఢీకొట్టారు. బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. బుధవారం మేడ్చల్ డిపోకు చెందిన బస్సు బాలానగర్ మీదు గా ఇస్నాపూర్ వెళ్తున్న క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. బస్సుకు డ్రైవర్ లక్ష్మయ్య, కండక్టర్ లక్ష్మయ్య విధులు నిర్వహిస్తున్నారు. ప్రయా ణికులకు ఎవరికి ఏం కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలానికి పటాన్‌చెరు పోలీసులు చేరుకుని ప్రమాదానికి గల కారణాలను డ్రైవర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసులు క్రేన్ సహాయంతో బస్సును పక్కకు జరిపి ట్రాఫిక్ క్లియర్ చేశారు.



ప్రమాదానికి గురైన బస్సు

## బిజెపిపై సిఎం అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణం

### బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్‌దాస్ రాధా మల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, నవంబరు 5, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిజెపిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని ఆ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్‌దాస్ రాధా మల్లేష్‌గౌడ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమా వేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి బిజెపి కేంద్రంలో అధికారం ఉండి పాకిస్తాన్‌పై బాంబులు వేయడం చేతకాదు కానీ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి ప్రచారం చేయడం ఏమిటని అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణం అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ కు భారతదేశం తరపున చుక్కలు చూపించిన విష యం ముఖ్యమంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. ఆపరేషన్ సింధూర్ ఏమిటో మొత్తం ప్రపంచానికి తెలుసు కానీ సీఎం రేవంత్‌రెడ్డికి తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె నెక్కి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు ఇప్పటివరకు నెరవేర్చలేదని, ఈ విషయం ప్రజలకు తెలుసునన్నారు. హామీలు ఇచ్చి నెరవేర్చని అసమర్ధ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ప్రజలు అంటున్నారని చెప్పారు.ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఈ ఉపఎన్నికలో ఓట్లను అడగడం ఏంటండీ ప్రజలు ఛీకొడుతున్నారని తెలిపారు. అంతేగాక



మాట్లాడుతున్న వాల్‌దాస్ రాధా మల్లేష్‌గౌడ్

అకాల వర్షాలకు పండిన పంటలన్నీ నేల రాలిపోగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి కొనుగోలు ప్రక్రి యను ప్రారంభించకపోవడంపట్ల రైతులు ఇబ్బం దులు పడుతున్నారని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రాశులు ఉంచగా వర్షానికి మొత్తం తడిసిపోయి రైతులకు ఎంతో నష్టం కలిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు అండగా నిలుస్తూ ఎన్నో పథకాలు తీసుకొచ్చారని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అక్కడి ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి తగిన బుద్ధి చెప్తారని, బిజెపి ని గెలిపిస్తారన్న ఆశాభావాన్ని జిల్లా అధ్యక్షుడు వాల్ దాస్ రాధామల్లేష్‌గౌడ్ వ్యక్తం చేశారు. కార్యక్రమం లో బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శి బాదే బాల్‌రాజ్, గుండం శంకర్, కృష్ణ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హైడ్రా పనితీరు పట్ల వేంకటేశ్వర కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం



హైడ్రా పనితీరు పట్ల ఆనందంను వ్యక్తం చేస్తూ మొబైల్ టార్చ్ లైట్లు వేసి కృతజ్ఞతలు తెలుపుతున్న మణికొండలోని వేంకటేశ్వర కాలనీ ప్రజల దృశ్యం.

**నార్సింగి, నవంబర్ 5 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వేంకటేశ్వర కాలనీ ప్రజలు హైడ్రా పనితీరు పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ బుధవారం సాయంత్రం మొబైల్ టార్చ్ లైట్లు వేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ వేంకటేశ్వర కాలనీ-వైఎస్సార్ కాలనీల మధ్య 30.ఏళ్ల నుంచి మూసివేయ బడ్డ 60.ఫీట్ల రోడ్డును తిరిగి పునరుద్దరించడంలో హైడ్రా పోషించిన పాత్ర అమోమైందన్నారు. కేవలం హైడ్రా చర్యల వల్లనే ఈ రోడ్డు తిరిగి ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని, ఇది ఎంతో సంతోషంను కలిగించే అంశమన్నారు. కాలనీలో ఉన్న 13,335 చదరపు గజాల ఓపెన్ స్పేస్‌లో ఇప్పటికే 1600. చదరపు గజాల పార్కు భూమిని హైనరడా అధికారులు రక్షించారని వివరించారు. హైడ్రా కమీషనర్ రంగనాథ్, ఆయన సిబ్బందికి వేంకటేశ్వర కాలనీ ప్రజలందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారని అధ్యక్షులు ఉపేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు ఇషాక్, శివశంకర్, లక్ష్మణ్, చంనరదమౌళి, విశ్వనాథ్‌రెడ్డి, నర్సిహ్మారెడ్డి, కోటేశ్వరరావ్, చందు, శేషు, జగదీష్, శంషాద్, నాగరాజు, సుబ్బారావ్, సుజాత, సీతక్క, ప్రత్యూష, రాజీ, లావణ్య, మాధురి, ప్రిజాత, సుప్రియ, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్‌లో ప్రతిభచాటుకున్న నగర క్రీడాకారులు



బ్యాడ్మింటన్‌లో మెయిన్‌డ్రాకు అర్హత సాధించిన చిన్నారులు కృషికారెడ్డి, ధృవాంశ్‌రెడ్డిలతో కోచ్ ఎం.వేణు

**నాంపల్లి, నవంబరు 5 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ టోర్నమెంటులో హైదరాబాద్ నగరానికి చెందిన క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకున్నారు. బాలికల సింగిల్స్ విభాగంలో కృషికారెడ్డి మెయిన్‌డ్రాకు అర్హత సాధించగా, బాలుర సింగిల్స్ విభాగంలో ధృవాంశ్‌రెడ్డి అద్భుత ఆటతీరును ప్రదర్శించి అందరి ప్రశంసలందుకున్నాడు. ఈమేరకు బుధవారం క్రీడాకారులను మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం కోచ్ ముప్పాల వేణు మాట్లాడుతూ పిల్లల్లో క్రమశిక్షణ, పట్టుదల, కార్యదీక్ష, క్రీడాస్పూర్తి ఉన్నప్పుడు వారి క్రీడాప్రయాణం నిరాటంకంగా ముందుకు సాగుతుందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయస్థాయిల్లో చిన్నారులు రాణించాలని రాష్ట్ర, నగరానికి పేరుప్రఖ్యాతి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించి శుభాభినందనలు తెలిపారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవాదృక్పథంతో మంచి క్రీడాకారులను దేశానికి అందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్‌గా పులిపాటి రాజేష్ కుమార్

**చార్మినార్, నవంబరు 5 ప్రభాతవార్త** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్‌గా హైదరాబాద్ పాతబస్తీ దూద్‌బౌలి ప్రాంతానికి చెందిన బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ నియమితులయ్యారు. కమిటీ కన్వీనర్‌గా (టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్) పొన్నం అశోక్ గౌడ్, టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటి సభ్యులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు ఎస్.జగదీశ్వరరావు, న్యాయవాది నరేందర్ తన్నీర్, మాజీ కార్పొరేటర్ మహ్మద్ వాజిద్ హుస్సేన్, న్యాయవాది శశిభూషణ్ కచే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎ.సధాలక్ష్మీ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, న్యాయవాది గోపిశెట్టి రాఘవేందర్, న్యాయవాది ఎన్.అచ్యుత యాదవ్, ఓఎస్‌పి టిపిసిసి బైకిని లింగం యాదవ్, జూలూరి ధనలక్ష్మీ, రేవతి గౌడ్‌లను టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎం.మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారని రాజేష్ కుమార్ తెలిపారు. టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు పులిపాటి రాజేష్ కుమార్ ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, కాంగ్రెస్ అగ్ర నేత, ఎంపి రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, ఎఐసిసి ఇంఛార్జి తెలంగాణ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎం.మహేష్ కుమార్ గౌడ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. కాగా ఇంత వరకు టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటి కన్వీనర్‌గా పులిపాటి రాజేష్ కుమార్ బాధ్యతలు నిర్వహించారు. టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటి చైర్మన్‌గా నియమితులైన పులిపాటి రాజేష్ కుమార్‌ను పాతబస్తీకి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు అభినందించారు.

## సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రత్యేక ఫోటో ప్రదర్శన



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ ప్రియాంక మేరీ ఫ్రాంచీస్

**చార్మినార్, నవంబరు 5 ప్రభాతవార్త :** గురునానక్ దేవ్ జీ జయంతి సందర్భంగా సాలార్‌జంగ్ మ్యూజియంలో బుధవారం ప్రత్యేక ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ ప్రియాంక మేరీ ఫ్రాంచీస్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రత్యేక ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మ్యూజియం డైరెక్టర్ ప్రియాంక మేరీ ఫ్రాంచీస్ మాట్లాడుతూ ప్రదర్శనలోని చిత్రాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. జంట నగరాలలోని గురుద్వారాలతో పాటు గురునానక్ దేవ్‌జీకి సంబంధించిన 75 అరుదైన చిత్రాలను ఈ ప్రత్యేక ఫోటో ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం కీపర్ నాయక్, సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, సృష్టి ఫౌండేషన్ చైర్మన్ రమేష్ కుమార్, సిక్ హెరిటేజ్ ఫౌండేషన్ కన్వీనర్ సజ్జన్‌సింగ్, హైదరాబాద్ ఇంటాక్ చైర్మన్ అనురాధరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.



,శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో నిర్వహించిన చండీ హోమం.



జగదాంబికా మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు.



చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవాలను నిర్వహించిన దృశ్యం



వివేక్ నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించిన దృశ్యం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు



కార్తీక పౌర్ణమి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

# భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు

**శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో**

**బేగంపేట నవంబరు 5,ప్రభాతవార్త :** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మ వారి ఆలయానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా చండీ హోమం నిర్వహించారు. ఈ హోమంలో 300మంది భక్తులు పాల్గొన్నారు. ఈ హోమంలో సహాయ కమీషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసారు. పౌర్ణమి సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో సహాయ కమీషనర్ ,కార్యనిర్వహణాధికారి మనోహర్ రెడ్డి ,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసారు.

**శ్రీ జగదాంబికా మహంకాళి ఆలయంలో..**

**మెహిదీపట్నం, నవంబర్ 05, ప్రభాతవార్త :** గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్తీక దీపాలను వెలిగించారు. ప్రత్యేక పూజల్లో దేవాలయ కార్య నిర్వహణ అధికారి సి.వసంత, పూజారులు సర్వేశ్ చారి, సురేష్ చారి, ఆలయ వృత్తి పనివార్ల సంఘం అధ్యక్షులు తంగడపల్లి శివశంకర్, సంఘం సలహాదారులు బొమ్మల సాయిబాబా, బోల్లం నవీన్ భక్తులు పాల్గొన్నారు.

**చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో**

**చిక్కడపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం మహోత్సవాలను కనుల పండుగ నిర్వహించారు ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి శ్రీనాథ్ గౌడ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు తీర్థ ప్రసాదాలను అందించారు

**ఆంజనేయ స్వామి దేవాలయంలో...**

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో నిండిపోయింది. బుధవారం వివేక్ నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, ఆకాశ దీపోత్సవ వేడుకను కన్నుల పండుగ నిర్వహించారు. ఆలయం చైర్మన్ జానకి సుధాకర్ ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయం ముఖ్య అర్చక బుగ్గా లక్ష్మీపతి శర్మ, అర్చకులుకందాళ వేంకటాద్రి, ఆలయ కమిటీ సభ్యులు జి. పద్మావతి, నిర్మల, ముక్కా రామకృష్ణ, గండి హరీష్, నెల్లి శ్యామ్ కుమార్ ముదిరాజ్, సిర్ల నీతా రాణి, ఎం. లక్ష్మీనారాయణ రావు, కంది సుబ్బారావు, అముర బాలకుమార్, దాసరి నవీన్ ప్రసాద్, శిశు కుమార్, కొత్తుల వెంకట ప్రతాప్ కుమార్, తెలగంశెట్టి లోకనాథ్. ఎ. వెంకట్రావు, మురికి గణేష్, ఎం.బి. రామకోటేశ్వరరావు, ఒరుగంటి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మి గణపతి దేవాలయంలో**

ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని లక్ష్మి గణపతి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నిర్వహించిన ..మహాదేవుని రుద్రాభిషేకంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయం చైర్మన్ మరిశెట్టి నరసింగ రావు, ఈఓ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, అర్చకులు భవాని, ఆలయ కమిటీ సభ్యులు నవీన్, వేణు, నరసింహ రెడ్డి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

**జంగల్ విఠోభా దేవాలయంలో**

**బేగంబజార్, నవంబర్ 5 ప్రభాతవార్త:** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని జంగల్ విఠోభా దేవాలయంలో ప్రత్యేక పూజ కార్య క్రమాలను నిర్వహించారు. ప్రతి యేటా మాదిరిగానే ఈ యేడు కూడ సోమవారం ఆలయం వద్ద 108 సార్వజనిక సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతకథ భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పూజలకు ఆలయ కమిటి నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ విఠలేశ్వర బాల భక్తసమాజ్ చైర్మన్ కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్, అధ్యక్షులు వి.కిషన్‌యాదవ్, ఆలయ పూజారి రాజుమహరాజ్, ప్రధాన కార్యదర్శి పి.మాణిక్‌రావు, వి.పాండుయాదవ్, బోయిని వెంకటేష్ యాదవ్‌ల తోపాటు వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. కాగా కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలను చేశారు. గోషామహల్ నియోజకవర్గంలోనిబేగంబజార్, కోల్సా వాడి, చుడీబజార్, గోషామహల్, ముస్లీంజంగ్ పూల్ తదితర ప్రాంతాలలో ఉన్న దేవాలయాలలో ప్రత్యేక పూజలను చేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా ఆలకరించారు.

**చిలకలగూడలో**

**సికింద్రాబాద్, నవంబర్ 5 ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురష్కరించుకుని చిలకలగూడలోని పలు ప్రాంతాల్లో కార్తీకశోభ సంతరించుకుంది. శైవక్షేత్రాలు, ఆలయాల వద్ద ఆధ్యాత్మిక సందడి నెలకొంది. శ్రీనివాసనగర్ లోని శ్రీగిరి పద్మావతి గోదా సమేత ప్రసన్న వెంకన్నస్వామి ఆలయంలో బుధవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు, లక్షదీపోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ ఈఓ రాజేష్‌కుమార్, కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, తమ్మనవేణుగోపాలరావులు తెలిపారు.

**సికింద్రాబాద్, బేగంపేట పరిధిలో...**

కార్తీక పౌర్ణమి సందర్భంగా సికింద్రాబాద్, బేగంపేట పరిధిలోని ఆలయాలు కార్తీక శోభను సంతరించుకున్నాయి. శివోహం అంటూ భక్తుల నామస్మరణతో మార్మోగాయి. 365వత్తులతో దీపారాధనలు చేసి భక్తులు పారవశ్యం పొందారు. రుద్రాభిషేకాలు, రుద్రపూజ, లక్ష బిల్వదళ పూజలు, లక్షపత్రి పూజ, అమ్మ వారికి లక్ష కుంకుమార్చనలు నిర్వహించారు. ఎస్పీరోడ్డులోని శ్రీవీరహనుమాన్ ఆలయం, ప్రకాశంనగర్ లోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం, సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో శ్రీమహాకాళేశ్వరస్వామి ,శ్యాంలాల్ బిల్డింగ్‌లోని శ్రీహనుమాన్ దేవాలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఎస్పీరోడ్డు శ్రీవీరహనుమాన్ ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. పీజీ రోడ్డు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వంక మామిడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదాన్ని వితరణ చేసారు. ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈ ఓ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేసారు. పూజా కార్యక్రమంలో సీ.బద్రీనాధాచార్యులు పాల్గొన్నారు.

## రూ.500.కోట్ల ఆస్థులు కాపాడిన హైడ్రాకు కృతజ్ఞతలు

**- మణికొండ ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీ**

**నార్సింగి, నవంబర్ 5 ప్రభాతవార్త :** ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలను కాపాడడంలో హైడ్రా చేస్తున్న కృషి అమోఘమని, మణికొండ పరిసర ప్రాంతాలలోనే హైడ్రా రూ.500.కోట్ల విలువైన భూములు రక్షించిందని ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు అర్వపల్లి వంశీ పేర్కొన్నారు. బుధవారం మణికొండ మర్రిచెట్టు కూడలి వద్ద ఆల్ కాలనీస్ ఆధ్వర్యంలో హైడ్రాకు కృతజ్ఞతలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకొని, హైడ్రా పనితీరు భేష్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ మణికొండ ప్రాంతంలో ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో హైడ్రా కమీషనర్ రంగనాథ్, సిఐ రాజశేఖర్‌లు అంకిత భావంతో పని చేశారన్నారు. తిరుమలహిల్స్ కాలనీలో రూ.25.కోట్ల విలువ చేసే 6054.చదరపు గజాల పార్కును కబ్జా చెర నుంచి విడిపించారని అలాగే వెస్టన్ ప్లాజా వద్ద 1.5 ఎకరాల స్థలం, నెక్నాంపూర్ వద్ద 3.5ఎకరాల బఫర్‌జోన్ భూమిని హైడ్రా అధికారులు కాపాడారని వివరించారు. సరైన



మణికొండ మర్రిచెట్టు వద్ద ప్రభుత్వ ఆస్థులు కాపాడిన హైడ్రాకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ సభ్యుల దృశ్యం.

ఆధారాలు తీసుకొని వెళ్లి హైడ్రాకు ఫిర్యాదు చేస్తే విచారణ జరిపించి ప్రభుత్వ భూములను పరిరక్షిస్తున్నారని పేర్కొన్నారు. పందెన్‌వాగు, బుల్కాపూర్ నాలాలను పరిరక్షించడంలో హైడ్రా మద్దతును స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.అవినాష్, భరత్ కుమార్ యాదవ్, శ్రీనివాస్‌రావ్, రంగనాచారి, సౌజన్య, రాజశేఖర్, సింహ రాజారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బాబురావ్, కృష్ణ కుమార్, రామయ్య, వెంకటేశ్వరరావ్, శంకర్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ, చేనేత సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**చిక్కడపల్లి నవంబర్ 5(ప్రభాతవార్త):** రుణమాఫీ, చేనేత సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ 2025 నవంబర్ 20 వ తేదీన కమిషనర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని మాజీ శాసన మండలి సభ్యుడు చెరుపల్లి సీతారాములు విజ్ఞప్తి చేశారు. బుధవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో నవంబరు 20 న నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఋణమాఫీ ప్రకటించి సంవత్సరం దాటినా కానీ అమలు కాలేదని, 12 సంవత్సరంల నుండి ఎన్నికలు లేకుండా ఉన్న సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, సహకార సంఘాల ఎన్నికలు జరిగి సంఘాలు చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తుంది. సంఘాల క్యాష్ క్రెడిట్ లోను రద్దు చేయాలని, నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేయాలని కోరారు. ఏళ్ల కొద్దిగా సహకార సంఘాలను 51 జీవో విచారణ పేరుతో వేదిస్తున్నారు. సక్రమంగా ఉన్నవా లేవా తేల్చాలని, చేనేత పథకాలు విషయంలో ఎలాంటి కోర్రీలు పెట్టకుండా చేనేత కార్మికులను కార్యాలయం చుట్టూ తిప్పకుండా అమలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. పవర్ లూమ్ రంగం పోటీకి తట్టుకునే విధంగా చేనేతకు సబ్సిడీలు ఇచ్చి చేనేత ను



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, చిత్రంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు వనం శాంతి కుమార్ తదితరులు

ఆదుకోవాలి. ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వం జీయస్ టి రద్దు చేయక పోతే రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని హామీ ఇచ్చారు. హామీ అమలు చేయాలి. కేంద్రం రద్దు చేసిన సంక్షేమ పథకాలు రద్దు చేసింది. వాటిని తిరిగి పునరుద్దరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలి. అని అన్నారు. సిరిసిల్లలో వర్క్ టూ ఓనర్ పథకం పూర్తి చేసి పవర్ లూమ్ కార్మికులకు అందించాలి. ప్రభుత్వం ఉత్పత్తి చేస్తున్న పవర్ లూమ్ కార్మికులకు, అనుబంధ కార్మికులకు యారన్ సబ్సిడీ అందించాలి. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వనం శాంతి కుమార్, గంజి మురళీ ధర్, గీత కార్మిక సంఘం అధ్యక్షులు రమణ, మత్స్య కారుల సంఘం అధ్యక్షులు లేల్లెల బాలకృష్ణ, కార్యదర్శి ముషం నరహరి, రంగారెడ్డి జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు చెరుకు స్వామి, రాజోలి చేనేత కార్మికులు అబ్దుల్ వాహిద్, షేక్ షావలి గారలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**కోర్టు తీర్పుల సాకుతో కొర్రీలు పెట్టడం సరికాదు**

**ప్రభుత్వానికి గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి**

**చిక్కడపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త :** కోర్టు తీర్పులతో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి చేసింది. బుధవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు, సుప్రీం కోర్టు తీర్పు, ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం కేటాయించాలని సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ తీర్మానించింది. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, సీనియర్ జర్నలిస్టులు షోయబుల్లా ఖాన్, సారంగపాణి, పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, గత ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకుండా తీరని అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. గ్రేటర్ సొసైటీలో ఉన్న దాదాపు 1350 మంది జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్ళుగా



ప్రసంగిస్తున్న గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు సోమయ్య

ఎదురుచూస్తున్నారని, ఇంటి స్థలం పొందకుండానే చాలా మంది చనిపోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పలువురు మంత్రులను కలిసి పలుమార్లు విన్నవించినప్పటికీ స్థలం కేటాయింపునకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. ప్రత్యామ్నాయ జీవోల ద్వారా జర్నలిస్టు సొసైటీలకు స్థలాలు ఇవ్వాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. అంతకుముందు సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు తీగవరపు శాంతి, నాగవాణి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, భాస్కర్ రెడ్డి, గజ్జల వీరేశం పాల్గొన్నారు.

## సినిమా రంగంలో ఆంధ్ర, తెలంగాణ విభజన జరగాలి : తెలంగాణ సినిమా వేదిక

**హైదరాబాద్, నవంబర్ 5,ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలోనే కాదు ఈ ప్రభుత్వంలో కూడా తెలంగాణ ఆర్టిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలంగాణ సినిమా వేదిక ఆవేదన వ్యక్తం చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ సినిమా వేదిక అధ్యక్షుడు లారా, కెవి రావు, మోహన్ బైరాగి తదితరులు మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి చిత్రపురిలో అవినీతికి పాల్పడిన వారితో సన్మానం చేయించుకోవటం ఎంతవరకు సమంజసం అన్నారు. చిత్రపురిలో ప్లాట్లన్ని తెలంగాణ వారికి కాకుండా మొత్తం ఆంధ్ర వారికే దక్కాయన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అత్యధికంగా ఉన్న తెలంగాణ సినిమా ఆర్టిస్టు లను అధికార కాంగ్రెస్ పార్టీ మరోసారి మోసం చేస్తుందని, తెలంగాణ సినిమా రంగాన్ని అభివృద్ధి పరచాలంటే తెలంగాణ వారితో చర్చించాలి కానీ ఆంధ్ర వారితో చర్చించడం ఏంటి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. అమీర్ పేట్‌లో ఎన్‌టిఆర్ విగ్రహాన్ని పెడతానని అది అడ్డుకుంటే మూసిలో పడుకోబెట్టి తొక్కుతా అంటూ ముఖ్యమంత్రి మాట్లాడటం బాధాకరం





సమావేశంలో మాట్లాడుతున్న లారా కెవిరారావు, మోహన్ బైరాగి తదితరులు

అన్నారు. అసలు ముఖ్యమంత్రి ఆంధ్ర ముఖ్యమంత్రా లేక తెలంగాణ ముఖ్యమంత్రా అని ప్రశ్నించారు. తెలంగాణ నుండి సినీ రంగంలో కృషి చేసిన మహనీయుల విగ్రహాలు ప్రతిష్టించాలని అన్నారు. తెలంగాణ భూములు తీసుకొని ఆంధ్ర వాళ్ళు వ్యాపారాలు చేస్తున్నారని, తెలంగాణ సినీ రంగం పై ఆంధ్ర ఆధిపత్యం ఇంకా పోలేదని, వారి దోపిడీ కొనసాగుతుందని తెలిపారు. ఇకనైనా సినిమా రంగంలో ఆంధ్ర, తెలంగాణ విభజన జరగాలని, షాడో మినిస్టర్ లను కట్టడి చెయ్యాలని, పైడి జయరాజ్ ఫిల్మ్ యాక్టింగ్ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు తెలంగాణ సినిమా ఆర్టిస్టులు పాల్గొన్నారు.

## ఎర్రబోడలో రెచ్చిపోయిన గంజాయి బ్యాచ్

**-కారు అద్దాలు ధ్వంసం చేసిన గంజాయి బ్యాచ్**

**-ఫిర్యాదు చేస్తేనే వస్తామని పోలీసులు వింత సమాధానం**

**అత్తాపూర్ నవంబరు 5, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రబోడలో గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. ఎర్రబోడ లో గుడి మెట్ల మీద బుధవారం తెల్లవారుజాము వరకు కూర్చొని కొందరు గంజాయి సేవించారు. ఆ తర్వాత మద్యం తాగిన పలువురు యువకులు. మద్యం మత్తులో ఒక కారు అద్దాలు ధ్వంసం చేసి హల్ చల్ చేశారు. ఈ విషయమై ప్రశ్నించిన కారు యజమానితో దురుసుగా ప్రవర్తించారు. నాకు పగలగొట్టాలనిపించింది అందుకే పగులగొట్టాను అని దురుసుగా సమాధానం చెప్పి యజమానిపై దాడికి యత్నించారు. కారు మొత్తం ధ్వంసం చేస్తాను ని దిక్కున్న చోట చెప్పుకో అని గంజాయి బ్యాచ్ బెదిరింపులకు పాల్పడింది. మహిళలతోనూ అసభ్య ప్రవర్తించారు. వెకిలి సైగలతో మహిళలను ఇబ్బందులకు గురి చేయడంతో ఆవేదనకు గురయ్యారు. గంజాయి బ్యాచ్ హల్చల్ విషయమై పోలీసులకు సమాచారం అందించినా ఘటనా స్థలానికి పోలీసులు రాలేదని స్థానికులు వాపోయారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తేనే వస్తామని ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో వింత సమాధానం ఇచ్చాడని పోలీసుల తీరుపై ఎర్రబోడవాసుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంజాయి బ్యాచ్ పై కేసులు నమోదు కాకుండా నాయకులు సముదాయిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంజాయి బ్యాచ్ గతంలో ఎర్రబోడకు చెందిన పలువురు యువకులపై దాడి చేసింది కాని పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా డీసీపీ యోగేష్ గౌతమ్ ఈ విషయంలో దృష్టి సారించి నిరక్ష్యం వహించిన పోలీసులతోపాటు గంజాయి బ్యాచ్ పై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



.. ధ్వంసమైన కారును చూపిస్తున్న యజమాని.

### సంక్షేమ సంఘాలు అభివృద్ధిపైనే దృష్టి సారించాలి : ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్, నవంబరు 5 ప్రభాతవార్త :** సంక్షేమ సంఘాలు ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసి అభివృద్దేలక్ష్యంగా కృషిచేయాలని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ సూచించారు. గాజులరామారం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు విజయరామిరెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్‌నగర్'ఎ' సంక్షేమ సంఘ నూతన కార్యవర్గ ప్రతినిధులు ఆయనను కలిసి సత్కరించారు. ఈసందర్భంగా వారిని ఉద్దేశించి చింతల్‌లోని ఎంఎల్ఎ కార్యాలయంలో మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిత్యప్రక్రియ అయినా స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కలిసికట్టుగా కృషిచేయాలన్నారు. గాజులరామారం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు దొండేటి విజయ రామిరెడ్డి మాట్లాడుతూ స్థానక ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషిచేయాలన్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు చంద్రాగౌడ్, ప్రధానకార్యదర్శి రజాక్, ఉపాధ్యక్షులు వీరేశ్‌గౌడ్, అజ్మీత్, కోశాధికారి శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మన్‌గౌడ్, సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, రాజలింగంగౌడ్, ఆంజనేయులు, కిషోర్, మెయిన్ పాల్గొన్నారు.

### స్క్రాప్ వ్యాపారం చేస్తున్నట్లు ప్రజలను నమ్మించి..

**అధిక మొత్తంలో డబ్బులు వసూలు..**

**పేట్ బషీరాబాద్, నవంబర్ 5, ప్రభాతవార్త**

శాలినీ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో స్క్రాప్ వ్యాపారం చేస్తున్నానని నమ్మించి, పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసిన సంఘటన పేట్ బషీరబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అపురూప కాలనీ, జీడిమెట్ల ప్రాంతానికి చెందిన మేడి శిల్వ కుమార్, శాలినీ ఎంటర్‌ప్రైజెస్ అనే పేరుతో తాను స్క్రాప్ వ్యాపారం చేస్తున్నట్లు ప్రజలను నమ్మించి పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు విచారణలో బయటపడింది. అతని మాయ మాటలు నమ్మి, లాభాలు వస్తాయని దూలపల్లికి చెందిన మిధున్ రాజ్, తాటికొండ ప్రభాకర్‌రెడ్డి పలువురు బాధితులు ఆశతో భారీగానే ముట్టచెప్పినట్టు తెలుస్తుంది. పోలీసుల విచారణలో ప్రభాకర్ రెడ్డి ఖాతా నుండి మేడి శిల్వ కుమార్‌కు రెండు హెచ్‌డీఎఫ్‌సి ఖాతాలకు రూ.52,72,800 బదిలీ చేసినట్లు తెలిసింది. ఆ మొత్తంలో రూ.7,72,800 మాత్రమే తిరిగి చెల్లించి, మిగతా రూ.45,00,000 మోసపూరితంగా దుర్వినియోగం చేసినట్లు తేలింది. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి మేడి శిల్వ కుమార్‌ను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. అంతేకాకుండా అతనిపై ఇదివరికే సురారం పోలీస్ స్టేషన్‌లో కూడా ఇలాంటి మోసం జరిగినట్లు కేసు నమోదయినది.

### కార్తీక పౌర్ణమి, గురు నానక్ జయంతి వేడుకల్లో కోట నీలిమ

**సంజీవరెడ్డి నగర్, 5 ప్రభాతవార్త:** అమీర్‌పేట డివిజన్‌లోని కనకదుర్గ, హన్‌మాన్, బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ, సాయిబాబా గురు ద్వారా ఆలయాల్లో పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కోట నీలిమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి, గురు నానక్ జయంతిని పురస్కరించుకొని ఆయా ఆలయాలను సందర్శించి దీపారా ధన చేసిన తర్వాత నీలకంఠుడికి పంచామృతాలతో అభిషేకం నిర్వ హించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి పరమ పవిత్రమైందన్నారు. ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా గురు ద్వారలో ప్రత్యేక ప్రార్ధన నిర్వహించి సిక్కు మత వ్యవస్థాపకులు, న్యాయం, మతం, కరుణకు ప్రతీక అయిన ప్రథమ గురువు గురునానక్‌దేవ్‌జీ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.


రామునిబండ జాతరకు హాజరైన భక్తులు

# వైభవంగా రామునిబండ జాతర

**జగదేవ్‌పూర్, నవంబరు 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని జంగం రెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీసీతారామచంద్రస్వామి రామునిబండ జాతర బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. శ్రీసీతారామచంద్ర స్వామిని దర్శించుకోవడానికి పెద్దఎత్తున సిద్దిపేట, ఉమ్మడి వరంగల్ జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లాల నుండి అనేక మంది భక్తులు తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కార్తీకపౌర్ణమి ప్రత్యేకత...**

రామునిబండ జాతరలో రాముని ఆలయం ముందు ఉన్న గరుడ స్తంభం వద్ద ఆడపడుచులు కార్తీక పౌర్ణమి రోజు దీపాలను వెలిగించినట్ల యితే కోరిన కోరికలు నెరవేరి తగిన వరుడు వస్తాడని ఇక్కడి ప్రజల నమ్మ కం. గుండంలోని నీటితో స్నానం చేయడానికి భక్తులు పోటీపడ్డారు. జాతరకు వచ్చిన భక్తులతో రామునిబండ కిక్కిరిసిపోయింది. గురువారం జాతర ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. అంతకు ముందు రాజగోపురం నిర్మాణానికి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. శ్రీసీతారామచంద్రస్వామిని రామకోటి రామరాజు కుటుంబ సమేతం గా దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుబ్బాక కుమార్, కాంగ్రెస్ నాయకులు కొండయ్య, జగదేవ్‌పూర్ పిఏసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, తీగుల్ మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావు, మాజీ కొండపోచమ్మ చైర్మన్, సిద్దిపేట జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు హను మంతరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు రవీందర్‌రెడ్డి, ప్రొద్దుటూరి శ్రీనివాస్, ఆచార్యులు జగన్నివాసచారి, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రమణారెడ్డి, సిబ్బంది లింగం, సత్యనారాయణ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం

**ఎమ్మెల్యే సునీతారెడ్డి**


ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సునీతరెడ్డి బిఆర్ఎస్ నేతలు

**నర్సాపూర్, నవంబరు 5, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థి మాగంటి సునీత విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే సునీతరెడ్డి అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లో ఎమ్మెల్యే సునీత రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో హామీలు ఇవ్వడం తప్ప అమలు చేయక పోవడం, అభివృద్ధి చేసింది ఏమి లేదన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు మళ్లీ మాజీ సీఎం కేసీఆర్ ని కోరుకుంటున్నారన్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ప్రజల ఆదరణ సంపూర్ణంగా ఉందని దీంతో ఆమె విజయం తప్పనిసరి అని ఎమ్మెల్యే సునీతరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లమయ్య శ్రీకాంత్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కార్తీక దీపోత్సవం


లక్ష దీపోత్స వంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతరెడ్డి తదితరులు

**నర్సాపూర్, నవంబరు 5, ప్రభాతవార్త:** పట్టణంలో కార్తీక పౌర్ణమి పర్వ దినాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ మున్సిపల్ పరిధిలో ఘనంగా కార్తీక దీపోత్సవం నిర్వహించారు. పట్టణంలోని శివాలయంలో ఆలయ పూజారి వీరప్ప గురూజీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం నిర్వహించగా బస్టాండ్ హనుమాన్ ఆలయంలో ఆలయ పూజారి హరిప్రసాద్ శర్మ ఆలయ ధర్మకర్త కుమ్మరి సంజీవ ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా శ్రీ ఆదిలక్ష్మి ్మ నారాయణస్వామి ఆలయంలో, ధర్మశాల వీరభద్ర స్వామి ఆలయంలో, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో, శ్రీ మరకత మల్లికార్జున స్వామి ఆలయాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్తీకదీపాలను వెలిగించారు. ఈ కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయాల్లో గల దేవతలను దర్శించుకుని నియమనిష్టలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

**లక్ష దీపోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే..**

నర్సాపూర్ మండలపరిధిలోని రుస్తుంపేటలోగల ఆత్మానందాశ్రమంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఆ ఆశ్రమ పీఠాధిపతి రాజయోగి వెంకట స్వామి మహరాజ్ అద్వర్యంలో నిర్వహించిన లక్ష దీపోత్సవ కార్యక్రమం లో ఎమ్మెల్యే సునీతరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా రెడ్డి ఆశ్రమంలోని శ్రీలక్ష్మీ ్మనరసింహస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె కార్తీక దీప ప్రజ్వలనచేసి లక్ష దీపోత్సవాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల ప్రజలతో పాటు పలు నగరాల నుండి మహిళలు అధిక సంఖ్యలో వచ్చి దీపోత్సవ కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ గావించారు.

## నేటి నుంచి హత్నూరలో గురుకుల జోనల్ క్రీడలు

**హత్నూర, నవంబర్ 5, ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్వహిస్తున్న 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ఈనెల 6 నుండి 8వ తేదీ వరకు హత్నూరలోని అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురు కుల కళాశాల(సీఓఈ) లో నిర్వహించనున్నారు. క్రీడల్లో 11 పాఠశాలల నుండి 935 క్రీడాకారులు హాజరవుతున్నారు. క్రీడలలో వాలీబాల్, హ్యాండ్ బాల్ అథ్లెటిక్స్, కోకో, కబడ్డీ, ఫుట్‌బాల్ మొదలైన క్రీడలు అండర్ 14, 17, 19 స్థాయిలలో విద్యార్థులకు నిర్వహించబడతాయని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ శ్రీకాంత్ తెలిపారు.

## అయ్యప్ప స్వామి దీక్ష మాలదరణ స్వీకరణ

**నర్సాపూర్, నవంబరు 5, ప్రభాతవార్త:** మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ గురు స్వామి బృందం ఆధ్వర్యంలో అయ్యప్పదీక్ష దారులు అయ్యప్ప దీక్ష మాలధారణ స్వీకరించారు. బుధవారం హైదరాబాదులోగల సనత్‌నగర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప గురుస్వామి అరుణ్ గురుస్వామి చేతుల మీదుగా అయ్యప్ప దీక్ష మాలధారణ స్వీకరించారు. నేటి నుండి అయ్యప్పదీక్షా ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ దీక్షా సమయంలో నియమ నిష్టలు పాటించి భక్తి శ్రద్ధలతో 41 దీక్షా చేపట్టి శబరిమలయకు ఇరుముడి తో వెళతారని గురు స్వామి తెలిపారు. ఈ మాలాధార స్వీకరణ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ తో పాటు నాగరాజు గురుస్వామి, అశోక్ గౌడ్ గురు స్వామి, శ్రీనివాస్ గురు స్వామి, శంకర్ గురు స్వామీ లు అయ్యప్ప దీక్ష మాలధారణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య

**కొడంగల్, నవంబరు 5, ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణంలోని లాహోటీకాలనీ పార్కు సమీపంలో గల చెట్టుకు ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహ్యతకు పాల్పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పార్కు సమీపంలోని చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య పాల్పడిన విషయాన్ని గమ నించిన చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి సంభందించిన వివరాలు, ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం


పోలీసుల అదుపులో ఎ.ఐ. ఎస్.ఎఫ్. నాయకులు

**షాద్‌నగర్, నవంబరు 5, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదలలో ప్రభుత్వం చూపుతున్న నిరక్ష ్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే, ఎంపీ కార్యాలయాలను ముట్టడించేందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో, చౌదరిగూడా పోలీసులు విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, ప్రకాష్, శ్రీను, అరుణ్, వినోద్ ఉన్నారు. నిరసనకు సిద్ధమవుతున్న నాయకులను ఆకస్మికంగా అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థులు శాంతియుతంగా తమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయాలనుకున్నప్పటికీ, పోలీసులు ముందుగానే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని విద్యార్థి సంఘాలు తీవ్రంగా విమర్శించాయి. ఏఐఎస్ఎఫ్ నేతలు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి. నిరసనలను అణగదొక్కడానికి ప్రయత్నిస్తే పోరాటం మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు.

# శిలాఫలకాలు తప్ప అభివృద్ధి శూన్యం

**టిజెఏసి చైర్మెన్ నాగేశ్వర్ ధ్వజం**

**దోమ, నవంబరు 5, ప్రభాతవార్త :** పరిగి నియోజకవర్గంలో శిలాఫలకాలు వేయడం తప్ప అబివృద్ధి ఏ మాత్రం జరగడం లేదని టిజెఏసి చైర్మెన్ ముకుంద నాగేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రజల హక్కు అని ప్రభుత్వాల రాజకీయ పార్టీల బిక్షం కాదని తెలిపారు. 2008కి పరిగికి ప్రాణహిత చేవెళ్ళ ప్రాజుక్టు నీళ్ళు ఇంతవరకు రాలేదని అన్నారు.

2015 లక్ష్మీదేవిపల్లి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నీళ్ళు రాలేదుఅని, 2015 పరిగికి రైతుబజార్ పనులు ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదని తెలిపారు. 2022 పరిగి ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్‌వెజ్

మార్కెట్ పనులు కాలేదని, పదేళ్ళయిన హైదారాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి పనులు పూర్తిచేయలేదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం నిర్మాణం పనులు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదని, గడిసింగాపూర్ నుండి దోమ మండలము మీదుగా రంగారెడ్డిపల్లి హైవే వరకు డబుల్ రోడ్డు


మాట్లాడుతున్న ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ

పనులు జరగడం లేదని తెలిపారు. పరిగి నియోజక వర్గ ప్రజలకు అవసరం అయిన పనులకు శిలాఫలకాలు వేయకుండా మంజూరుకాని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వని పనులకు శంకుస్థాపనలు చేస్తూ పనులుఎప్పుడు ప్రారంభిస్తారో తెలియని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. రైతులకు కోల్డ్ స్టోరేజిలు, పరిగిలో పాలిటెక్నిక్ ఐటిఐ కళాశాల, మహిళా గురుకుల డిగ్రి కళాశాల, మహిళా బిసి, ఎస్సి, ఎస్టి గిరిజన గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# 'ఛలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి

**వికారాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త :** ఎంఆర్‌పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 17న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు సంసిద్దులై ఉండాలని మహాజన్ సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని క్లబ్ ఫంక్షన్‌హాల్లో వికారాబాద్ హడహాక్ కమిటీని నియమించారు. వికారాబాద్ మండల కమిటీ అధ్యక్షునిగా ఎర్ర అమర్నాథ్, కోయించార్జిలుగా ఎం.ప్రకాష్, పి.నవీన్, సి.పరమేష్, జి.రమేష్, పి.రాకేష్ సలహాదారుగా పి.పరమేశ్‌లను నియమించారు. ఈ సంద ర్భంగా ఆనంద్ మాదిగ మాట్లాడుతూ, దళితుల ఆత్మగౌరవం ఏమాత్రం సన్నగిల్లినా సహించేది లేదని, ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ తలపెట్టబోతున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గవాయి పైన జరిగిన దాడి యావత్ దళిత జాతి పైన జరిగిన దాడిగా చూడాలని, న్యాయ వ్యవస్థ పైన, రాజ్యాంగం పై జరిగిన దాడిగానే పరిగణించాల్సి న అవసరం ఉందని అన్నారు. చీకటి ప్రపంచాన్ని చీల్చి అందరికీ వెలుగునిచ్చేది ప్రజాస్వామ్యమని, ఆ ప్రజాస్వామ్యానికి తలవంపొస్తే ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల ఉనికి అనేది ఉండదనే ఆందోళన వ్యక్తం చేశారు. గవాయిపైన జరిగిన దాడి చేసిన అగంతకుడిని శిక్షించే దాకా ఎమ్మార్పీఎస్ ఊరుకోదని, దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి న్యాయవ్యవస్థ ను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐ చొరవతో రహదారులకు మరమ్మతులు


రోడ్డు మరమ్మతు పనులు పరిశీలిస్తున్న ఎస్ఐ అరవింద్

**మోమిన్‌పేట్, నవంబరు 5, ప్రభాతవార్త :** మోమిన్‌పేట్ మండలంలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రజల్లో ఆందోళన కలిగించాయి. ఈ పరిస్థితిని గమనించిన మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ ఎస్సై అరవింద్ చలించి ముందడుగు వేశారు. ప్రజల భద్రత కోసం తన వంతు బాధ్యతగా భావించి, బుధవారం మండల పరిధిలో పాడైన ప్రధాన రహదారులపై స్వయంగా పర్యటించి దగ్గరుండి మరమ్మతుకు తక్షణ చర్యలు ప్రారంభించారు. గుంతలు, అడ్డంకులు, నీటితో నిండిపోయిన రహదారులు వాహనదారులకు ప్రాణహానిగా మారుతుండగా, ఎస్సై అరవింద్ ప్రజల బాధ ను అర్థం చేసుకుని సంబంధిత అధికారులతో చర్చించి సమన్వయం చేసి మరమ్మత్తు ప నులు వేగవంతం చేశారు. ఆయన చొరవతో రహదారులపై పని ప్రారంభమవడంతో ప్రజల్లో సంతోషం నెలకొంది. స్థానిక ప్రజలు, వ్యాపారులు, నాయకులు, యువతీ యువకులు ఆయన తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రజల కష్టాన్ని గుర్తించి అధికారుల ు కదిలించడం చాలా అరుదైన విషయం అని అంటున్నారు. ఎస్సై అరవింద్ నిజంగా ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. యువత సోషల్ మీడియాలో కూడా ఆయనపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.


నందిగామలో యోగ శిక్షణ దృశ్యం

## మానసిక ప్రశాంతత కోసమే యోగ

**నందిగామ, నవంబరు 5, ప్రభాతవార్త :** యోగ వల్ల మానసిక ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అని ప్రముఖ యోగా గురువు సోమ శ్రీనివాస్‌గుప్త అన్నారు. మండల కేంద్రమైన నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న యోగ శిక్షణ పొందు తున్న యువతను ఉద్దేశించి మాట్లాడారు. శాఖాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. శాకాహారిగా జీవించి, ప్రతి జీవిని ప్రేమించాలని కోరారు. అన్ని ప్రాణాలు పట్ల ప్రేమతో ఉండాలని, సకల జీవులు దైవ స్వరూపమే అన్నారు. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాసే అన్నారు. వీటివల్ల మనిషి సర్వశక్తులు కూడగట్టుకోవచ్చు అన్నారు. యోగా శిక్షణ తరగతుల వైపు యువత మొగ్గు చూపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సోమ సూర్య ప్రకాష్ (సూరి), ఎర్ర శ్రీనివాస్ గౌడ్ ,వడ్ల రమేష్, బి రాజు, రవికుమార్, రాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**నందిగామ, నవంబరు 5, ప్రభాతవార్త :** భారతీయులందరూ అత్యంత పవిత్రంగా భావించే గోమాతను రక్షి ంచడం కోసం కేంద్ర ప్రభుత్వం గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని నందిగామ మండలం , చేగూరు గ్రామా నికి చెందిన ధరూర్ సతీష్ పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హిందు వులు అత్యంత పవిత్రంగా పూజించే గోవును జాతీయ జంతువుగా ప్రకటిస్తేనే వాటిని మనం రక్షి ంచిన వారమవుతామన్నారు. గోవులకు కూడ ఆధార్ కార్డులు జారీచేసి వాటి యజమాని ఆధార్ కార్డుతో అనుసరినానం చేయాలని డిమాండ్ చేశారు.

## మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలి

**షాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త :** మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్య క్షుడు అల్లి దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో షాబాద్ బిపిటి వద్ద విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అల్లి దేవేందర్ మాటా డుతూ మిషన్ భగీరథ కార్మికులకు ఎన్సిసి యాజమాన్యం రెండు నెలలగా వేతనాలు చెల్లించకుండా పెండింగ్ పెట్టిందన్నారు. వెంటనే వారి జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ కార్మికులు 2018 నుంచి విధులు నిర్వహిస్తున్నారని, అప్పటినుంచి ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్కసారి కూడా వేతనాలు పెంచలేదని విమర్శించారు. కార్మికులు ఈఎస్ఐ, పిఎఫ్ ఎంత కట్ అవుతుందో తెలియని అయోమయంలో ఉన్నారని, అలాగే వారాంతపు సెలవులు అమలు చేయడం లేదని అన్నారు. కార్మికులతో 12 గంటలు పని చేయించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. మిషన్ భగీరథ డి ఈ, ఏ ఈ ఉన్నతాధికారులు వేతనాలు చెల్లించకుండా వేధిస్తున్న ఎన్సిసి యాజమాన్యంపై చర్యలు తీసుకొని మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు ఇప్పించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విధులు బహిష్కరించి నిరవధికంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ ప్రవీణ్ కుమార్, మిషన్ భగీరథ కార్మికులు, పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, మిషన్ భగీరథ కార్మికులు

## జూబ్లీహిల్స్‌ను అభివృద్ధి చేయగలిగేది కాంగ్రెస్ ఒక్కటే

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, నవంబరు 5, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన రోడ్ షోతో బిఆర్ఎస్, బిజెపిలో ఖేల్ ఖతం.. కాంగ్రెస్ షో కొట్టడం ఖాయం.. అంటున్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. జూబ్లీహిల్స్‌లో బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వ హించిన రోడ్‌షోకు ద్విచక్ర వాహన (బైక్) ర్యాలీలో కూడా ఆయన పాలు పంచుకున్నారు. రూట్ మ్యాప్‌లో బైక్‌పై తిరుగుతూ జనాలలో ఉత్సా హాన్ని నింపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి రాకతో జూబ్లీహిల్స్‌లో సీన్ పూర్తిగా మారిపోతుం దని, బిఆర్ఎస్, బిజెపిలకు చుక్కలు కనిపించడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రచారంలో ప్రజల నుంచి భారీ స్పందన వస్తోందని కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల మద్దతు పూర్తిగా ఉందని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయగలిగే సామర్థం ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నేతలు, కార్యకర్తల నినాదాలు మధ్య ఉత్సాహంగా ఉల్లాసంగా ఆయన బైక్ ర్యాలీలో పాల్గొనడం విశేషం.


ప్రచారంలో భాగంగా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే శంకర్

# రేపటి నుండి శివాలయంలో వార్షికోత్సవ జాతర


జాతరకు ముస్తాబైన పూడూరు మండలం కద్మూరు గ్రామ శివాలయం

**పూడూరు, నవంబరు 11, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని కద్మూరు గ్రామంలో ఈ నెల 7వ తేదీ శుక్రవారం నుండి 9వతేదీ ఆదివారం వరకు జరిగే శ్రీశివాలయం 21వ వారికోత్సవ (జాతర) కార్యక్రమాలకు ఆలయం (గుడి) ముస్తాబయ్యింది. ఈ నెల 7వ తేది శుక్రవారం ఉదయం 10గంటలకు వేదమూర్తులు మహేశ్వరుల అధ్వర్యంలో స్వామివారి రుద్రాభిషేకం, సాయంత్రం 4గంటలకు కుంకుమార్చన ,7గంటలకు సహస్రదీపాలంకరణ ,తదుపరి మహనీయుల ప్రసంగములు, రాత్రి భజన కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. 8వ తేదీ ఉదయం 6గంటలకు కుంభాభిషేకం, ఉదయం 10గంటలనుండి ఒంటిగంటవరకు శివానందం అధ్వర్యంలో సామూహిక యజ్ఞములు, రాత్రి 7.30గంటలనుండి షాబాద్ శిశుమందిరం బాలబాలికలచే కోలాట నృత్యాలు. రాత్రి వివిధ గ్రామాల భజన మండలీలచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. 9వ తేది ఆదివారం రోజు ఉదయం 6 గంటలకు స్వామివారి రథోత్సవం, అఖండ నమ:శివాయ నామస్మరణ, ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1 గంటల వరకు శివపార్వతుల కళ్యాణం, మధ్యాహ్నం 2గంటలనుండి 4గంటలవరకు శివగీతా పారాయణం, సాయంత్రం 6గంటలకు పల్లకిసేవ, స్వామివారి తీర్థ ప్రసాద వితరణ, రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమయానుకూలతను బట్టి కార్యక్రమాల్లో మార్పులు చేర్పులు ఉంటాయని, ఇట్టి కార్యక్రమాలకు వివిధ గ్రామాలనుండి భక్తులు భారీసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం




**కడ్తాల్, నవంబరు 11, ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తి జన సందోహం మధ్య ఆలయ బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా ప్రారంభమైయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా క్షీ రాభిషేకం, విశేష అలంకరణ, కుంభహారతి కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ శిరోలి పంతు నాయక్, ఇఒ స్నేహలత, షాద్నగర్ ఏసిపి రంగనాథ్, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్, తహసిల్దార్ జ్యోతి కుటుంబ సభ్యులు


బ్రహోత్సవాల్లో పాల్గొనటానికి వచ్చిన భక్తులు

స్థానిక నాయకులతో కలిసి ఆలయతూ కా ర్తీక పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి క్షీ రాభిషేకం, కుంభ హారతితో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసిలు శ్రీనివాస్ రెడ్డి, దశరథ నాయక్, ఆర్ పి భాస్కర్, అరుణ్, శ్రీరాములు గౌడ్, అమృనాయక్, పాండు నాయక్, జోహార్ లాల్, లింగప్ప, ఎర్రోళ్ల రాఘవేందర్, వెంకటేష్ , ఆలయ అర్చకులు ఉప ప్రధాన అర్చకులు మాదారం యాదగిరి, అమూల్య పాటి, సంతోష్ శర్మ భాను ప్రకాష్, వెంకటరమణ, బిచ్చ నాయక్, శ్రీరాములు, సిబ్బంది కృష్ణ, చంద్రయ్య, రాములు, శ్రీనివాసులు, శ్రావణ్, మహేష్, వెంకటేష్, రవి, చారి ,కృష్ణ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీకపౌర్ణమి వేడుకలు



హనుమాన్ ఆలయంలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

**న్యాల్‌కల్, నవంబరు 5, ప్రభాతవార్త:**
పవిత్ర కార్తీకమాసంలో కార్తీకపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆయాగ్రామాల్లోని ఆలయాలు భక్తులతో బుధవారం కిటకిటలాడాయి. మండలకేంద్రమైన న్యాల్‌కల్‌లోని శ్రీరామలింగేశ్వర, హనుమాన్, సాయిబాబా, రాఘవాపూర్‌లోని పంచవటి క్షేత్రం అక్షర స్వరూపిణి సరస్వతీమాత, శక్తిపీఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలు, సాయిబాబా, శ్రీవేంకటేశ్వరస్వామి, ప్రత్యక్షదైవం సూర్యభగవానుడు, గంగామాత ఆలయాలు, మల్గిలోని శ్రీసిద్ధలింగేశ్వర ఆలయం, రేజింతల్‌లోని శ్రీసిద్ధివినాయక, హద్నూర్‌లోని వరసిద్ధివినాయక, సంగమేశ్వరస్వామి ఆలయాలను భక్తులు దర్శించుకుని కార్తీకదీపాలను వెలిగించారు.

## శివనామస్మరణతో మార్మోగిన బీరంగూడ శివాలయం

**పటాన్‌చెరు, నవంబరు 5, ప్రభాతవార్త:**
అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీభ్రమరాంబిక సమేత శ్రీమల్లికార్జునస్వామివారి ఆలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. బుధవారం ఉదయం నుంచే ఆలయ ఆవరణలో భక్తులు దీపాలు వెలిగిస్తూ మొక్కులు తీర్చుకుంటున్నారు. కార్తీక పౌర్ణమిని అత్యంత ప్రీతికరమైనరోజుగా భక్తులు భావిస్తారని శ్రీభ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్‌యాదవ్, ఈవో శశిధర్‌గుప్తా, ఆలయార్చకులు తెలిపారు. ఆలయంలో భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి ప్రత్యేకపూజలు, అభిషేకాలు, శివనామస్మరణతో ఆలయం మార్మోగింది.

## ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

**పటాన్‌చెరు, నవంబరు 5, ప్రభాతవార్త:**
అమీన్‌పూర్ మున్సిపల్ మాజీచైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నివాసంలో వారి కుమారుడు యువనాయకుడు తుమ్మల రుశ్వంత్‌రెడ్డి కన్నెస్వామి ఆధ్వర్యంలో కార్తీకపౌర్ణమి బుధవారం అయ్యప్పస్వామి మహాపడిపూజ అంగరంగవైభవంగా జరిగింది. వందలాదిమంది అయ్యప్పస్వాముల శరణుఘోషతో పూజాస్థలం మార్మోగింది. అయ్యప్పస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించి స్వాములందరికీ అన్నప్రసాద వితరణచేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అయ్యప్పస్వాములు, మాజీకౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనల్లపోచమ్మ సన్నిధిలో కార్తీకదీపోత్సవం

**కౌడిపల్లి, నవంబరు 5, ప్రభాతవార్త:**
కార్తీకమాసంలో విష్ణుశివులను భక్తిశ్రద్ధలతో కొలిస్తే కోరినకోరికలు తీరుతాయని, కార్తీకపౌర్ణమి మరింత శ్రేష్టమైనరోజు. అందుకే జిల్లాలోనే రెండవ అతిపెద్ద జాతరగా పేరుపొందిన తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయం వద్ద బుధవారం కార్తీకదీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఇంచార్జి ఈవో రంగారావు ఆధ్వర్యంలో ఉదయం శ్రీనల్లపోచమ్మ అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు శివప్ప వేదమంత్రాల నడుమ పూజాకార్యక్రమాలు నిర్వహించిన తర్వాత భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. కార్తీకపౌర్ణమి సందర్భం గా దేవదాయ ధర్మాదాయ ఆధ్వర్యంలో సాయంత్రం గోపూజ, ఆలయం ఎదుట ధ్వజారోహణ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగవైభవంగా చేశారు. తదుపరి పల్లకీలో అమ్మవారిని ప్రతిష్ఠించి, ఆలయం చుట్టూ భక్తులచేత ఊరేగించారు. సాయంత్రం 6 గంటల నుండి భక్తులచేత కార్తీకదీపోత్సవం కనులపండుగగా చేశారు. నల్లపోచమ్మ ఆలయం వద్ద సుమారుగా పదివేల దీపాలను వెల్గించారు. తునికి ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయం తరపున పెద్ద ఎత్తున అన్నవితరణ కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో ఈవోతోపాటు, జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఆలయపూజారులు శివప్ప, రాజేశ్, గ్రామపెద్దలు, బండ సాయాగౌడు, చల్ల మల్లేశం, కొండల్‌రెడ్డి, తీగల శంకర్, శేఖర్, మహిళా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీవీరాంజనేయస్వామిని దర్శించిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్



జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

**నారాయణఖేడ్, నవంబరు 5, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణంలోని 8వ వార్డులో నూతనంగా నిర్మించిన శ్రీ వీరాంజనేయస్వామి ఆలయాన్ని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు గుట్టపు మచ్చేందర్ దర్శించుకున్నారు. కార్యక్రమంలో 4వ వార్డు బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, 8వ వార్డు నాయకులు తుకారం, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ సాగర్, హనుమాన్లు, ఆలయకమిటీ సభ్యులు నర్సింలు, రాజు, రాములు, కిరణ్, అంజయ్య, సాయిలు, శ్రీకాంత్, మల్లేశం, మాణిక్యం, నగ్రేషం తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో భక్తుల సందడి

**-చౌటకూరులో శివపార్వతుల కళ్యాణోత్సం**

**చౌటకూరు, నవంబరు 5, ప్రభాతవార్త:**
కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని ఆయాగ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం తెల్లవారుఝాము నుంచే భక్తులు తమ కుటుంబసభ్యులతో ఆలయాలకు చేరుకుని ఆలయాల్లో కార్తీకదీపాలు వెలిగిస్తూ ఆలయాల్లో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించి, దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని మంజీరానదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. మండల కేంద్రమైన చౌటకూరులోని శివాలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవం కమనీయంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో జ్వాలాతోరణాలు ఆకర్షణగా నిలిచాయి.

## కార్తీకపౌర్ణమి దీపకాంతులు ప్రజల్లో వెలుగు తీసుకురావాలి

**-రామకోటి రామరాజు**

**గజ్వేల్ టౌన్, నవంబరు 5, ప్రభాతవార్త:**
కార్తీకమాసంలో ఉసిరిక దీపం చాలా శ్రేష్ఠమైనదని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈ దీపకాంతులు ప్రజల్లో వెలుగు తీసుకురావాలని, చెడు చీకట్లను తొలగించి రేపటి వెలుగు వెలుతురు తీసుకురావాలన్నారు. కార్తీక మాసంలో ఉసిరికాయతో దీపాలు పెడితే అన్నీ శుభాలు జరుగుతాయని అన్నారు. ఉసిరిక చెట్టును సాక్షాత్తు ఈశ్వర స్వరూపంగా కొలుస్తారని, శివకేశవులతోపాటు బ్రహ్మ, సకలదేవతలు ఉసిరిక చెట్టులో కొలువై ఉంటారన్నారు.

## జూబ్లీహిల్స్ బిఆర్‌ఎస్ అభ్యర్థి విజయం ఖాయం

**-బిఆర్‌ఎస్‌వి పట్టణ నాయకుడు నవాజ్**

**గజ్వేల్, నవంబరు 5, ప్రభాతవార్త:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయం ఖాయమని గజ్వేల్‌పట్టణ బిఆర్‌ఎస్‌వినాయకుడు నవాజ్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ కెసిఆర్, హరీష్‌రావు, కెటిఆర్ కృషితో భారీమెజార్టీతో గెలుస్తారని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాగంటి సునీత విజయం తథ్యమన్నారు.

# నల్లపోచమ్మ ఆలయానికి త్వరలో టూరిజం శోభ

**-టూరిజం అభివృద్ధికి రూ.2.05 కోట్ల విడుదల**
**-ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



నల్లపోచమ్మ ఆలయ అభివృద్ధికై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, నవంబరు 5, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బోరంచ గ్రామంలోని శ్రీ నల్లపోచమ్మ, శ్రీసంగమేశ్వరస్వామి ఆలయాల పరిసరాల్లో టూరిజం అభివృద్ధికి ఎమ్మెల్యే వినతి మేరకు రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 2.05 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. స్వయంభూ నల్లపోచమ్మ ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని దర్శించుకుంటూ ఉంటారు. అభివృద్ధిలో భాగంగా సింగూరు బ్యాక్ వాటర్‌లో బోటింగ్, వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఇదిలా ఉండగా మున్సిపల్ పట్టణానికి దగ్గరలో ఉన్న కమలాపూర్ చెరువు, నల్లవాగు ప్రాజెక్టులను టూరిజం డెవలప్‌మెంట్ కింద అభివృద్ధి చేసేందుకు నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో నిధులు మంజూరవుతాయని ఎమ్మెల్యే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా టూరిజం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, నల్లపోచమ్మ ఆలయ ఈఓ శివరుద్రప్ప, ఆలయ కమిటీ చైర్మన్ మల్లయ్య, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది శ్రీకాంత్‌స్వామి, సిద్దుస్వామి, నాగయ్యస్వామి, ప్రవీణ్‌స్వామి, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్, గ్రామస్థులు తదితరులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## చేపపిల్లల పెంపకంతో మత్స్యకారులకు ఉపాధి



చక్రియాల చెరువులో చేపపిల్లలను వదులుతున్న దృశ్యం

**చౌటకూరు, నవంబరు 5, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చక్రియాల గ్రామ శివారులోని చెరువులో బుధవారం చేపపిల్లలను వదిలారు. ఆయారకాలకుచెందిన 70వేలచేపపిల్లలను ప్రభుత్వ సహకారంలో చెరువులోవదిలారు. చేపపిల్లలు పెద్దయ్యాక అమ్ముకుని లబ్ది పొందడం జరుగుతుందని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మన్నె అనంతయ్య అన్నారు. మంజీరానదిలో చేపపిల్లల పెంపకంతో మత్స్యకారులకు మరింత ఉపాధి అందుతుందన్నారు. మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వ ఉచితంగా చెరువులో చేపపిల్లలను వదిలేందుకు అవకాశం కల్పించడం పట్ల ముదిరాజులు కృతజ్ఞతలు తెలిపారు.

## శోభాయమానంగా కార్తీకపౌర్ణమి వేడుకలు

**నాగల్‌గిద్ద, నవంబరు 5, ప్రభాతవార్త:**
కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని ఆయాగ్రామాల్లోని ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. మండల పరిధిలోని కరస్‌గుత్తిలోని శ్రీపాండురంగస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ ఆవరణలో కార్తీకదీపాలను వెలిగించారు. మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని శివాలయంలో భక్తులు స్వామివారికి అభిషేక, పూజా కార్యక్రమాలు నిర్వహించి కార్తీకదీపాలు వెలిగించి తమమొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల్లో భక్తులు రాత్రికి భజన కార్యక్రమాలు నిర్వహించారు.

## శివాలయంలో పూజలు నిర్వహించిన మాజీ రాజ్యసభ సభ్యులు



శివాలయంలో ప్రదక్షిణలు చేస్తున్న సంతోష్‌రావు, సుభాష్‌రెడ్డి

**ములుగు, నవంబరు 5, ప్రభాతవార్త:**
కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం ములుగు మండలకేంద్రంలోని శివాలయంలో మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్‌రావు, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలోని చెట్టువద్ద దీపాలనువెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.

## నవోదయలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

**వర్గల్, నవంబరు 5, ప్రభాతవార్త:**
జవహర్ నవోదయ విద్యాలయ వర్గల్‌లో బుధవారం ఈఎన్‌టి, జనరల్ వైద్యశిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని విద్యాలయ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నాగభాస్కర్ తెలిపారు. ఈ వైద్యశిబిరంలో విద్యార్థినీవిద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమున్నవారికి మందులు పంపిణీచేసినట్లు తెలిపారు. ఈశిబిరంలో కొంతమంది విద్యార్థులకు పోర్టబుల్ ఎండోస్కోపీ, డివాక్సింగ్ ప్రక్రియలను కూడా చేప ట్టడం జరిగిందని తెలిపారు. డాక్టర్ రాజమోహన్, డాక్టర్ వి.ఎన్. హైమావతిలు విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరం విజయవంతానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికీ విద్యాలయ ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యాలయ స్టాఫ్‌నర్స్ బిందురెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హరీష్‌రావును కలిసిన బిఆర్‌ఎస్ నేతలు



హరీష్‌రావుతో గజ్వేల్ బిఆర్‌ఎస్ నేతలు

**గజ్వేల్ టౌన్, నవంబరు 5, ప్రభాతవార్త:**
సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు ఇటీవల మరణించగా గజ్వేల్ బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు బుధవారం వారిని పరామర్శించి సత్యనారాయణరావు చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో బిఆర్‌ఎస్ నాయకులు ఖాజా విరాసత్ అలీ, సయ్యద్ యూసుఫ్, గులాం అహ్మద్‌అజీజ్, నవాజ్‌మీరా, ఎం.ఎ. జమీల్, అల్తాఫ్, వాజిద్, మోహసీన్, హుస్సేన్, ఖలేద్, ఖాసీం, కలీమ్, అర్వేజ్ తదితరులు ఉన్నారు.

## నాచగిరిలో కార్తీకమాస విశేష పూజలు

**వర్గల్, నవంబరు 5, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో బుధవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా విశేషపూజలు నిర్వహించడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం సందడిగా మారింది. 244మంది దంపతులు శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలను జరిపించుకున్నారని, గతసంవత్సరం కంటె అధికంగా భక్తులు వ్రతములు జరిపించుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి విజయరామారావు, ఆలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్‌గుప్తలు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలు రుద్ర శ్రీహరి, కొత్తపల్లి శ్రీనివాస్, సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆయుధాల నిల్వగది నిర్వహణలో ఇంత నిర్లక్ష్యమా!

**సంగారెడ్డి బ్యూరో నవంబరు 5, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సందీప్‌కుమార్ రివాల్వర్‌తో ఆత్మహత్యకు పాల్పడటంతో పోలీసుల నిర్లక్ష్యం మరోసారి తేటతెల్లమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీస్‌స్టేషన్లో కట్టుదిట్టమైన భద్రతాచర్యల మధ్యన ఉండే ఆయుధాల నిల్వగది నుంచి, రివాల్వర్ ఎలాంటి అడ్డంకులు లేకుండా మృతుడు పోలీస్ కానిస్టేబుల్ సందీప్‌కుమార్ చేతికి దొరకడం, అది అతను ఉపయోగించుకొని ఆత్మహత్యకు పాల్పడడం తెలిసిందే. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోనే పరిస్థితి ఇలా ఉంటే జిల్లాలోని ఇతర మారుమూల ప్రాంతాలలోని పోలీస్ స్టేషన్లలో పరిస్థితి ఎలా ఉంటుందో అని స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.
ఆయుధాల నిల్వగది నిర్వహణపై పోలీస్ స్టేషన్లో ప్రత్యేకశ్రద్ధ వహిస్తుంటారు. ఏ ఆయుధం పెట్టాలన్నా, తీయాలన్నా గార్డ్ ఇన్చార్జ్ రికార్డులు నిర్వహించడంతోపాటు, ప్రత్యేక దృష్టి పెడుతుంటారు. పోలీస్‌స్టేషన్లో సున్నితమైన అంశంగాభావించే ఆయుధాల నిల్వగదిపై నిర్లక్ష్యం వహించడంతోనే రివాల్వర్ సందీప్‌కుమార్‌కు చేతికి వచ్చిందని విమర్శలు వస్తున్నాయి. కానిస్టేబుల్ సందీప్‌కుమార్ సోమవారం రివాల్వర్‌తో ఆత్మహత్యకు పాల్పడి మూడు రోజులు గడిచినా, పోలీసుశాఖ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన జారీ కాకపోవడం మరో విశేషం. కానిస్టేబుల్ మృతిపై తాజా సమాచారాన్ని జిల్లా ప్రజలకు అందించాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉన్నప్పటికీ, దానిపై దృష్టి సారించక పోవడం ఎంతవరకు సబబు అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై సంగారెడ్డి పట్టణ సిఐ రమేష్‌ను వివరణ కోరగా కానిస్టేబుల్ సందీప్‌కుమార్ మృతిపై విచారణ జరుగుతుందని, సున్నితమైన అంశం అయినందున విచారణ అనంతరం పూర్తి విషయాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

## నేటి నుంచి గురుకుల జోనల్ క్రీడలు

**హత్నూర నవంబరు 5, ప్రభాతవార్త:**
సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్వహిస్తున్న 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ఈనెల 6నుండి 8వ తేదీవరకు రెండురోజుల పాటు మండల కేంద్రమైన హత్నూరలోని అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (సిఓఈ)లో నిర్వహించనున్నారు. ఈక్రీడల్లో 11పాఠశాలలనుండి 935 క్రీడాకారులు హాజరవుతున్నారు. క్రీడలలో వాలీబాల్, హ్యాండ్‌బాల్, అథ్లెటిక్స్, కోకో, కబడ్డీ, ఫుట్‌బాల్ మొదలైన క్రీడలు అండర్ 14,17,19 స్థాయిలలో విద్యార్థులకు నిర్వహించబడతాయని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీకాంత్ తెలిపారు.

# నవీన్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**-ఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి**



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, నవంబరు 5, ప్రభాతవార్త:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నారాయణఖేడ్ శాసన సభ్యులు సంజీవరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన ప్రజలను కలిసి ఆయాకాలనీల్లో ప్రచారం నిర్వహించారు. హైదరాబాద్ పట్టణంలోని జిహెచ్‌ఎంసి పరిధిలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్‌పేట్ డివిజన్‌లో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పోతన్‌పల్లి (ఎం) గ్రామానికిచెందిన సుమారు 15 కుటుంబాలు 50మంది ప్రజలు జీవనోపాధికై హైదరాబాద్ పట్టణానికి వచ్చి ఇక్కడ స్థిరపడి నివసిస్తున్న విషయం తెలుసుకొని, ఈరోజు వారి కాలనీలో వారి నివాసానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతు ఇచ్చి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం పోతన్‌పల్లి గ్రామ ప్రజలు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ గతంలో మీ నాన్నగారైన స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి మాజీ ఎమ్మెల్యేతో మాకు మంచి సత్సంబంధాలు ఉండేవని ఈసందర్భంగా వారు గుర్తుచేశారు. ఆయన వెంట జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకులు, ఖేడ్ ప్రాంతవాసులు విట్టల్‌రెడ్డి, సృజనరెడ్డి, బాలాజీ, గణేష్, పండు తదితరులు వున్నారు.

## హరీష్‌రావును పరామర్శించిన బిఆర్‌ఎస్ నేతలు



మాజీమంత్రి హరీష్‌రావును పరామర్శిస్తున్న బిఆర్‌ఎస్ నాయకులు

**న్యాల్‌కల్, నవంబరు 5, ప్రభాతవార్త:**
తండ్రిని కోల్పోయిన మాజీమంత్రి, సిద్దిపేట బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును మండల బిఆర్‌ఎస్ నాయకులు పరామర్శించారు. హైద్రాబాద్‌లోని హరీష్‌రావు ఇంటికిచేరుకుని ఇటీవల మృతిచెందిన తన్నీరు సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, మాజీ జడ్పిటిసి సభ్యులు బోడ స్వప్నభాస్కర్, మాజీసర్పంచ్‌లు మాతంశెట్టి రాజ్‌కుమార్, కవిత చంద్రశేఖర్, హద్నూర్ సొసైటీ డైరెక్టర్ యంఆర్ ప్రవీణ్‌కుమార్, నాయకులు రాజేందర్‌రెడ్డి, కిష్టారెడ్డి తదితరులు ఉన్నారు.

## రేషన్‌బియ్యం, సరుకుల పంపిణీ

**-ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి**

**గుమ్మడిదల, నవంబరు 5, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలో రేషన్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో రేషన్‌బియ్యం, సరుకులు, బ్యాగులు పంపిణీచేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ విజయ్‌కుమార్, గ్రామ అధ్యక్షులు చాకలి చంద్రయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆగం రాజు, నీరుడి నర్సింలు, గ్రామప్రజలు కుమ్మరి శివ, తోలు ఎల్లయ్య, లక్ష్మాపురం, బిక్షపతి, కొక్కొండ నవీన్, పాల్గొన్నారు.

## వచ్చే మూడు దశాబ్దాలూ వెక్టార్ డేటాబేస్‌లదే

**-మాజీ ప్రొఫెసర్ సి.రాఘవేంద్రరావు**



ప్రొఫెసర్ రాఘవేంద్రరావును సన్మానిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, నవంబరు 5, ప్రభాతవార్త:**
రాబోయే మూడు దశాబ్దాలు వెక్టార్ డేటాబేస్‌లకు చెందుతాయని, అభివృద్ధిచెందుతున్న డేటాప్రపంచంలో అందుకు అనుగుణంగా ఉండటానికి గణితంపై పట్టుసాధించాలని హైదరాబాదు విశ్వవిద్యాలయం పూర్వ ప్రొఫెసర్ సి.రాఘవేంద్రరావు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణితం, గణాంకాలవిభాగం ఆధ్వర్యంలో వాస్తవప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో డేటాసైన్స్ పాత్ర అనే అంశంపై బుధవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసంచేశారు. ప్రొఫెసర్ రావు సైన్స్ సారాంశం, గణితం పాత్ర, డేటా ఆధారిత సమస్య పరిష్కారానికి పెరుగుతున్న ఔచిత్యం గురించి ఆలోచించమని విద్యార్థులను ప్రేరేపించారు. తొలుత, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి అతిథిని స్వాగతించగా, ప్రొఫెసర్ బిఎం.నాయుడు, డాక్టర్ జాదవ్‌గణేష్ ప్రొఫెసర్ రాఘవేంద్రరావును సత్కరించారు.

## హరీష్‌రావును పరామర్శించిన నియోజకవర్గ నేతలు



సత్యనారాయణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దేవి రవీందర్

**గజ్వేల్, నవంబరు 5, ప్రభాతవార్త:**
సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. బుధవారం హైద్రాబాద్‌లోని కోకాపేటలో వారి నివాసంలో కలిసిన తెలంగాణ దళిత బహుజన సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు దేవి రవీందర్, దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరితోపాటు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ దళితరత్న గడ్డం వెంకటేష్, జిల్లా దళితసంఘాల ఐక్య కన్వీనర్ ఎర్ర మృదయాంజన్, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ మర్కుక్ యాదగిరి, బి.నరేష్ తదితరులు పరామర్శించారు. అనంతరం సత్యనారాయాణరావు చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు.

## హరీష్‌రావును పరామర్శించిన ముదిరాజ్ సంఘసభ్యులు, బిఆర్‌ఎస్ నేతలు



హరీష్‌రావును పరామర్శిస్తున్న ముదిరాజ్ సంఘసభ్యులు

**చిన్నకోడూరు, నవంబరు 5, ప్రభాతవార్త:**
మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు ఇటీవల మృతిచెందగా హైదారాబాద్ కోకాపేటలోని క్రిన్స్ విల్లాస్‌లో ఆయనను చిన్నకోడూరు ముదిరాజ్ సంఘసభ్యులు బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ముదిరాజనసంఘసభ్యులు పెద్దులు, జంగిటి శ్రీనివాస్, ఇట్టబోయిన చిన్న పోచయ్య, ఎయ్య రాజయ్య, ఇట్టబోయిన పోచయ్య, మేడికాయల వెంకటేషం, ఇట్టబోయిన శ్రీనివాస్, కీసరి పాపయ్య, దేవయ్య, శ్రీశైలం, రాజు, మల్లేశం, కనకయ్య, పరుశరాములు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే బిఆర్‌ఎస్ సీనియర్‌నాయకులు జంగిటి శ్రీనివాస్, జంగిటి సాయికుమార్, జర్నలిస్టులు గాజుల రవి, మిట్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు హరీష్‌రావును పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**కోహెడ...**
కోహెడమండలానికి చెందిన బిఆర్‌ఎస్‌నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు గవ్వ వంశీధర్‌రెడ్డి, పెరుగు నరేందర్‌రెడ్డి, సంది శ్రీనివాస్‌రెడ్డి, సుతారి కనకయ్య, వట్టిపల్లి రవీందర్‌రెడ్డి, గుగిళ్ల కార్తీక్, కోనవేణి కిషన్ తదితరులు మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతిపట్ల హైదారాబాద్ కోకాపేటలో ఆయన స్వగృహంలో హరీష్‌రావును పరామర్శించారు. అనంతరం సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.